# ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో పార్టీని అభివృద్ధి చేయండి... మంత్రి తుమ్మల



**సత్తుపల్లి ఆగష్టు13(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహాయ సహకారాలతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా

మిగతా 2 లో...





గురువారం | 14 | ఆగష్టు | 2025 ◆ పేజీలు : 6






## అడవులను సంరక్షించుకుంటూనే...

# అభివృద్ధి పనులు చేపట్టాలి

- నెల రోజులలో డొంక రోడ్లు పూర్తి స్థాయిలో మంజూరు
- గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పోడు భూములలో గిరిజన రైతులు ఆయిల్ పామ్ పంట పండించాలి
- రఘునాథపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక అడవులను సంరక్షించుకుంటూనే ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకా చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు రఘునాధపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక సమావేశం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కరిస్తామని అన్నారు. గ్రామంలో అవసరమైన డొంక రోడ్లను నెల రోజుల్లో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సొంత జాగా ఉండి గుడిసెల్లో,వర్షాలకు కురుస్తున్న ఇండ్లలో ఉంటున్న నిరుపేదలకు,తప్పనిసరిగా

మిగతా 2 లో...



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు
- అత్యవసర సమయాల్లో డయల్ 100, 1077
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.బుధవారం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్ మున్నేరు ప్రాంతాలను మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతా లలో ప్రజలెవరు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.మరో మూడు రోజులు ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉంటుంది కాబట్టి వాహనదారులు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు

మిగతా 2 లో...

# వీరుని మరణం దేశానికి లోటు

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- అనిల్ కి పలువులు ఘన నివాళులు



**కారేపల్లి, ఆగస్టు 13, ప్రజాజ్యోతి:** ఇటీవల కాశ్మీర్ లోయలో ప్రమాదవశాత్తు ఆర్మీ జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం పోల్తాపడిన వాహనంలో సింగరేణి మండలం సూర్య తండాకు చెందిన సైనికుడు బానోతు అనిల్ మృతి చెందిన విషయం తెలిసింది. అయితే ఆర్మీ అధికార బృందం బుధవారం అనిల్ మృతదేహాన్ని మండలంలోని అతని స్వగ్రామమైన సూర్య తండకు తీసుకువచ్చారు. మార్గమధ్యం లో

మిగతా 2 లో...

# ఆఖేరు నది పరివాహక ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

- వర్షాల నేపథ్యంలో ఆఖరి ప్రహక ప్రాంత వాసులని అప్రమత్తం చేయండి.
- అనుక్షణం నిఘా నియంత్రణలో అధికార యంత్రం పని చేయాలి.....
- ఆకస్మికంగా సందర్శించిన సిపి తిరుపతిరెడ్డి, సిఐ సంజయ్.
- రాకాసి తండా పై ప్రత్యేక దృష్టి పెట్టి న ప్రభుత్వ అధికార యంత్రాంగం.
- గత సంవత్సరం ఆనవాళ్లు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి.
- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఇరిగేషన్ డి ఈ డి రమేష్



**తిరుమలాయపాలెం, ఆగస్టు 13, ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఆకేరు పరివాహ ప్రాంతాలైన అజ్మీర తండా, రాకాసి తండా, రావి చెట్టు తండా తదితర గ్రామాలను రాష్ట్రంలో కురుస్తున్న

మిగతా 2 లో...

## ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో పార్టీని అభివృద్ధి చేయండి... మంత్రి తుమ్మల.

(మొదటి పేజీ తరువాయి...)
ఆయన మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని,కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంత్రి పిలుపునిచ్చారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని, స్థానిక శాసన సభ్యురాలు సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో ముందు ఉంచాలని పలువురికి సూచించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అతి తక్కువ కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్లి అత్యధిక మెజారిటీ సంపాదించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చలసాని సాంబ శివరావు,వెల్ది జగన్మోహన్రావు,చల్లగుండ్ల కృష్ణయ్య, గొర్ల సంజీవరెడ్డి, గాదే చెన్నకేశవరావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, మానుకోట ప్రసాద్ ,మట్టా చెన్నారావు,గొల్లమూడి మధు , గఫార్, దూదిపాళ్ల రాంబాబు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)
వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు.ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు,వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు.ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ దష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వీరుని మరణం దేశానికి లోటు.



(మొదటి పేజీ తరువాయి...)
కామేపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో అనిల్ మృతదేహానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.అనంతరం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ వరకు వచ్చిన అనిల్ మృతదేహానికి మండలం నుంచి భారీగా తరలివచ్చిన జనంతో అనిల్ మృతదేహం ఉన్న పార్థివ దేహ వాహనాన్ని ర్యాలీగా సూర్యతండకు తీసుకు వచ్చారు. ఈ ర్యాలీలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బానోత్ చంద్రావతి, మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, బిఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు,బానోత్ మంజుల తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరై ఆర్మీ జవాన్ అనిల్ భౌతికఖాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ మాట్లాడుతూ అనిల్ మృతి దేశానికే తీరని లోటని, జవాన్ మృతి దేహానికే గాని దేశానికి కాదని, జై జవాన్, జై కిసాన్, జై భరతమాత అని నినాదాలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజలు సందర్శన అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో వీర జవాన్ కు అంత్యక్రియ నిర్వహించారు.

## అడవులను సంరక్షించుకుంటూనే...
# అభివృద్ధి పనులు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)
ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం నడుచుకోవాలని అన్నారు. కొత్తగా అడవుల ఆక్రమణ కు ఎవరు పాల్పడటానికి వీలు లేదని అన్నారు. గిరిజన రైతులు పోడు భూములలో ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు.రఘునాథపాలెం మండలంలో మంచి విద్య అందించే ప్రముఖ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులు మానవీయ కోణంలో ఆలోచిస్తూ పేదల జీవితాల కోసం పని చేయాలని అన్నారు.మూడు నెలల కాలంలో 30 కోట్లతో రోడ్లు నిర్మించామని అన్నారు. అడవుల నరికి వెతకు తాను వ్యతిరేకమని, అడవి ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. అడవుల నరికివేత వల్ల గ్రామాలలో కోతుల సమస్య పెరిగి పోయిందని అన్నారు. భూమి మీద అందరం బ్రతకాలని అన్నారు.ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందించిన పొలాలలో ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. బుగ్గ వాగు నుంచి కూడా మండలంలో 30 చెరువులు నింపేలా చర్యలు చేపడతామని అన్నారు.ఆయిల్ పామ్ పంటతో అంతర్ పంటలను వేసుకొని ఆదాయం సంపాదించుకోవచ్చని అన్నారు.పేద ప్రజలకు రాజకీయాల కతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెండు కోట్ల రూపాయలతో దొనబండ నుంచి గణేశ్వరం వరకు రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఖమ్మం నగరం మరింత దగ్గర అవుతుందని అన్నారు. అటవీ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మూడు నెలల కాలంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఉన్న భూ సమస్యలను ఐటిడీఏ, రెవెన్యూ, అటవీ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, భద్రాచలం ఐటిడీఏ పీవో బి.రాహుల్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, ఖమ్మం ఆర్డిఓ నరసింహా రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆఖేరు నది పరివాహక ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి...)
అకాల వర్షాల దృష్టిలో పెట్టుకుని ఆకేరు పరివాహక ప్రాంతాలను అప్రమత్తం చేస్తూ పర్యటించిన జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికార యంత్రాంగం. నిన్న పత్రికలలో ప్రచురించగా వచ్చిన వార్తలకు స్పందిస్తూ బుధవారం ఆకస్మికంగా సీతారామ ప్రాజెక్టు కెనాల్ బ్రిడ్జిని సందర్శించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఇరిగేషన్ డి ఈ డి రమేష్ రెడ్డితో కలిసి ప్రాజెక్టు పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆకేరు వరద ఉధృతికి గల కారణాలను వాటిపై తీసుకోవలసిన చర్యలకు పై ప్రత్యేక దృష్టి సారించాలని రమేష్ రెడ్డికి సూచించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని గతంలో జరిగిన విధంగా మరల పునరావృతం కాకుండా చూడాలని రమేష్ రెడ్డికి సూచించడం జరిగింది ఎప్పటికప్పుడు ప్రజలను, పరివాహ ప్రాంత వాసులను అప్రమత్తం చేస్తూ ఇక్కడ జరిగే పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించాలని వరదలపై మరీ ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు కింద ఉన్న గ్రామాలకు అవసరమైతే సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని భారీ వరదలు సంభవిస్తే ప్రతి ఒక్క అధికారి వరదలపై ప్రత్యేక దృష్టి సారించాలని లేదంటే వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఎవరు కూడా నిర్లక్ష్యం వహించవద్దని ఎప్పటికప్పుడు పూర్తి సమాచారం అందిస్తూ ఉండాలని మరో 72 గంటలు భారీ వర్షాలు ఉన్ననేపథ్యంలో ప్రభుత్వపరంగా ఎలాంటి చర్యల కైనా అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రాకాసి తండా ఆకేర్ బ్రిడ్జిని సందర్శించిన జిల్లా పోలీసు యంత్రాంగం, మండల అధికారులు ఈ సందర్భంగా ఎమ్మార్వో లూథర్ విల్సన్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఎవరు కూడా భయ భ్రాంతులకు గురి కావద్దని గత రెండు రోజుల నుండి సోషల్ మీడియాలో ఆకేరు పరివాహక ప్రాంతాలు మరలా ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని వస్తున్న వార్తలపై ఎలాంటి వాస్తవం లేదని అది పూర్తిగా నిరాధారమైందని ప్రస్తుతానికి ఆకేరు పరివాహక ప్రాంతం వరద ఉధృతి అంత ప్రమాదకరంగా లేదని ప్రస్తుతానికి ప్రశాంతంగానే ఉందని ఆకేరు ప్రజలు ఎలాంటి భయాభ్రాంతులకు గురి కావద్దని ప్రభుత్వం అన్నిరకాల చర్యలు కట్టుదిట్టంగా చేస్తుందని, జరగరాని ప్రమాదాలు ఏదైనా జరిగితే ప్రభుత్వ హెల్ప్ లైన్ నెంబర్లకు, పోలీసు యంత్రాంగం హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించడం జరిగింది గతంలో జరిగిన పరిణామాలు దృష్టిలో ఉంచుకొని ఈసారి అలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ ఎత్తున చర్యలు చేపడుతుందని ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని ఆకేరు పై నిర్మించిన సీతారామ ప్రాజెక్టు వరద కాలువ నిర్మించడం వలన రాకాసి తండకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను కొట్టి పారేసిన మండల అధికారులు ఇరిగేషన్ అధికారులు. ఎంత వరదలు వచ్చిన ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని, వాస్తవికంగా అక్కడ సీతారామ కాలువలు, బ్రిడ్జికి నిర్మించిన తూముల నుండే నీరు బయటకు వస్తుందని మిగతా తూముల నుండి నీరు బయటకు రాకనే ఈ విధమైన ప్రమాదాలకు మా గ్రామం గురవుతుందని అక్కడ ప్రజలు తెలియపరుస్తున్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాకాసి తండకు కదిలిన యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిఘా నీడలో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఖమ్మం ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐఎల్ సంజయ్, తిరుమలాయపాలెం మండల తాసిల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీ ఓ సూర్యనారాయణ, ఇరిగేషన్ డి ఈ రమేష్ రెడ్డి, పంచాయతీరాజ్ జేఈ ప్రఫుల్ కుమార్, ఆర్ ఐ పవన్ కుమార్, ఏఎన్ఎం సీత ఇతరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం ఏన్కూరు, తల్లాడ మండలాల తహసిల్దార్ కార్యాలయాలు,ఏన్కూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో డైనింగ్ హాలు, కిచెన్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు.పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా,అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తహసీల్దార్లు సిహెచ్. శేషగిరిరావు, వి. సురేష్ కుమార్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయి

- మంత్రులు నివాసం ఉండే ఏరియాలోనే దొంగలు మారణా యుధాలతో తిరు గుతున్నారు.
- సత్తుపల్లి, ఖమ్మంలో దొంగతనాలతో జనం భయపడుతున్నారు.
- ఖమ్మం జిల్లాలో ప్రజలు భయంతో జీవిస్తున్నారు.
- అసాంఘిక కార్యక లాపాలకు ఈ జిల్లా అడ్డాగా మారింది.
- ఖమ్మం జిల్లా లో గంజాయి పై తక్షణ ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉంది
- గంజాయి అమ్మకాలు, వాడకం విపరీతంగా పెరిగింది. గంజా మత్తులు దాడులు, ప్రతిదాడులు చేసు కుంటున్నారు
- జిల్లా పోలీసు వ్యవస్థను కేవలం ముగ్గురు మంత్రుల ప్రోటోకాల్ డ్యూటీలకు మాత్రమే పరిమితమైంది
- నాకాబంధీ లేదు. కార్డెన్ సెర్చ్ నిర్వహించడం లేదు. సీసీ కెమెరాలు పని చేయడం లేదు
- ఒక్కొక్క పోలీసు స్టేషన్ నుంచి ముప్పై నలబై లక్షలు మంత్రుల పర్య టనలకు డిజిల్ ఖర్చు అవుతోందని పోలీసులు వాపోతున్నారు
- పోలీసులు, జిల్లా అధికారులు మంత్రుల సేవలో ఉండి కుటుంబాలకు కూడా దూరం అవుతున్నారు
- మంత్రుల మాదిరిగానే, భార్య పిల్లలతో, కుటుంబంతో ప్రశాంతంగా గడిపే పరిస్థితి జిల్లా అధికారుల కు కూడా కల్పించడం
- ఉద్యోగస్థులను హీనంగా చూస్తున్నారు
- తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపించారు.మంత్రులకు అభివృద్ధి చేతగాదని,అభివృద్ధి అనే మాట పక్కన పెడితే ప్రత్యేకించి ఈ ఖమ్మం జిల్లాలో గతంలో ఎప్పుడు లేని విధంగా శాంతి భద్రతలు ప్రమాదంలో పడి,ప్రజల ఆ స్తుల కు, ప్రాణాల కు, మానాల కు భంగం కలిగే రోజులు వచ్చాయని మండిపడ్డారు.ఉద్యమాల ఖిల్లా అని చెప్పుకున్నటువంటి ఖమ్మం జిల్లాలో బుధవారం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. జిల్లా ముగ్గురు మంత్రులు కూడా సిగ్గుతోనే తలవంచుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని, ప్రజలు భయంతో జీవిస్తున్నారు. ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. భార్య భర్త స్వేచ్ఛగా షాపింగ్ కి వెళ్లే పరిస్థితి లేదు, ఏ దొంగ వచ్చి మెడలో మంగళసూత్రాలు లాక్కెల్తారో అని భయం తో బిక్కుబిక్కు మంటూ ఉన్న దారుణమైన పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ మంత్రులుండి ఏం లాభం, ముగ్గురు మంత్రులున్న జిల్లాలో ఇంత దారుణమైన పరిస్థితులంటే ఎలా అంటూ ప్రశ్నించారు.మొన్న సత్తుపల్లిలో సింగరేణి ఎంప్లాయిస్ క్వార్టర్స్ లో దోపిడీ,నిన్న ఖమ్మం బొమ్మరిల్లు అపార్ట్మెంట్స్ లో జీవితాంతం సంపాదించుకున్నటు వంటి ఆ సంపాదనని దొంగలు దోచుకుపోయారని గుర్తు చేశారు.గోపాలపురంలో గంజాయి ఆగడాలు, దాడుల పట్ల తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏకంగా మంత్రులు నివాసం ఉంటున్న కాలనీల్లోనే దొంగలు మారణాయుధాలు పట్టుకొని తిరుగుతున్న సీసీ పుటేజ్ వైరల్ గా మారిందని, ప్రజలంతా దొంగల స్వైర విహారాన్ని సెల్ ఫోన్లలో వీక్షిస్తున్నారని తెలిపారు.దొంగతనాలే కాదు, ఈ జిల్లాలో గంజాయి వ్యాపారం అనేది మూడు పువ్వులు,ఆరుకాయలుగా వెలసిల్లుతోందని, ఖమ్మం గోపాలపురం రోడ్ల మీద గంజాయి తీసుకున్న పోకిరి వెధవలు కత్తులు పట్టుకొని స్వైర విహారం చేస్తున్నారని మీడియా దృష్టికి తీసుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో ఉన్న హోటల్స్ లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిపోయి పేకాట, గంజాయి,మందు కేంద్రాలు గా మారాయని తెలిపారు. ఇన్నీ బార్లు, వైన్సు, రెస్టారెంట్లు ఉండగా హోటళ్లలతో తాగాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు.పోలీసు వ్యవస్థను పూర్తిగా మంత్రుల ప్రోటోకాల్ డ్యూటీలకే వాడుతూ, వారిని వారి ఉద్యోగ భాధ్యతలు నిర్వర్తించడానికి సమయం లేని పరిస్థితి తీసుకొచ్చారని తాతా మధుసూదన్ ఘాటుగా స్పందించారు.మంత్రులు అత్యంత దారుణమైన భాషను ఉపయోగిస్తున్నారని ఉద్యోగులు వారి ఆవేదన వెళ్లగక్కుతున్నారని,కొందరు ఉద్యోగులు,పోలీసు అధికారులు తమకు మొరపెట్టుకున్నారని తాతా మధుసూదన్ తెలిపారు. మీ హంగు ఆర్భాటాలకు ఉద్యోగస్తులని బలి చేయొద్దని డిమాండ్ చేశారు.ఉద్యోగ సంఘాల నాయకులు కూడా ఈరోజు మాట్లాడలేని పరిస్థితులలో ఉన్నారని, ఉద్యోగుల పట్ల పాశవికంగా వ్యవహరించవద్దని మంత్రులకు హితవు పిలికారు.కార్టన్ సెర్చ్ లు మర్చిపోయారు.ఈ జిల్లా ప్రజల యొక్క హక్కుల్ని ,స్వేచ్ఛని కాపాడటం కోసం మిమ్మల్ని ఎన్నుకున్నారు, ఈ జిల్లాలో శాంతి, భద్రతలను పరిరక్షించాలని ప్రజలకు ఒక భరోసా ఇవ్వాలని తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు.పోలీస్ స్టేషన్లు కూడా ఇవ్వాళ సెటిల్మెంట్లకు అడ్డాగా మారిపోయన్నారు. రియల్ ఎస్టేట్ పంచాయితీలు, సెటిల్మెంట్లలో కూడా కొంతమంది పోలీసు అధికారులు కూడా తలదూరుస్తున్నారు.ప్రజలు తిరగబడక ముందే వారిపై చర్య తీసుకోవాలని కోరారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన వాళ్లు కూడా దోపిడిలలో పాత్ర పోషిస్తున్నారు. కాబట్టి వీటి మీద తక్షణం చర్య తీసుకోవాలి.జిల్లా అధికారులు కచ్చితంగా దీని మీద స్పందించాలి ఈ జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు,ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య,కార్పొరేటర్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్,ఉద్యమకారులు, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, ఉప్పల వెంకటరమణ,బిచ్చాల తిరుమలరావు, పగడాల నరేందర్,లింగనబోయిన సతీష్,నాయకులు బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ,చీకటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐఈఈ తో యస్.బి.ఐ.టి. అవగాహన ఒప్పందం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక ప్రముఖ ఎలక్ట్రికల్ సంస్థ హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (హెచ్ఐఈఈ) తో ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ మరియు ఈ.సి.ఈ. విభాగాలు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సాఫ్ట్వేర్ రంగానికి భిన్నంగా ఎల్లప్పుడూ స్థిరంగా నిలిచే విభాగం ఎలక్ట్రికల్ అని,ప్రైవేట్ మరియు ప్రభుత్వరంగా సంస్థలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని కృష్ణ అభిప్రాయపడ్డారు.హెచ్ఐఈఈ కంపెనీ నైపుణ్యాభివృద్ధిలో భాగంగా యస్.బి.ఐ.టి.ద్వితీయ,తృతీయ మరియు చివరి సంవత్సర ఈఈఈ మరియు ఈ.సి.ఈ. విద్యార్థులకు ప్రాక్టికల్ ఆధారిత సదస్సులు,పరిశ్రమల సందర్శన, ప్లేస్మెంట్స్, రియల్ టైమ్ ప్రాజెక్టు, ఎలక్ట్రికల్ ఎంఎస్సి సంస్థలలో ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు.ఎలక్ట్రికల్ విభాగంలోని విద్యార్థులను తీర్చిదిద్దటంలో దశాబ్దం పైగా అనుభవం కలిగిన హెచ్ఐ ఈ ఈ కంపెనీతో తమ కళాశాల ఒప్పదం కుదుర్చుకోవడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ డా జి.రాజ్



కుమార్ తెలి పారు. తద్వారా తమ విద్యార్థులకు వారి కోర్ విభాగంలో మరిన్ని అవకాశాలు అం దుతా యని ఆశాభావం వ్యక్తం చేసారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ఎన్.టి.పి.సి., బి.హె చ్.ఈ.ఎల్.,ట్రాన్స్కో, జెన్కో వంటి ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాలు పొందగలరని ఈఈఈ విభాగపు అధిపతి డా టి. చరణ్ సింగ్ అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం కుదుర్చుకున్న ఒప్పందం 3 సంవత్సరాలపాటు అమలులో ఉంటుందని ఈ.సి.ఈ విభాగపు అధిపతి డా కె. అమిత్బందాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఐఈఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కె. మదన్మోహన్ కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు,డా ఎ.వి.వి. శివ ప్రసాద్,డా జె.రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు
- అత్యవసర సమయాల్లో డయల్ 100
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలోప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దనిపోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రధానంగా వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దనిసూచించారు.పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని,పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు.యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు.అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం ఆందిచాలని సూచించారు.ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు.చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించా మని తెలిపారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని,ఈ దష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయండి



**కల్లూరు ఆగస్టు 13 ప్రజా జ్యోతి:**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి నియోజకవర్గ మహాసభ ఈ నెల 18న కల్లూరు పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద జరిగే మహాసభను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ కోరారు. చింతలపూడి జగ్గయ్య భవనంలో దోమతోటి పుల్లయ్య అధ్యక్షతనజరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాన్ని అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య గారు 1934 లో స్థాపించారు, ఆ సంఘం నేడు కోటి మంది సభ్యులతో దేశవ్యాప్తంగా విస్తరించి కష్టజీవుల పక్షాన నికరంగా పోరాడుతున్నది ,దేశంలో నేటికీ 60 శాతం పైగా ప్రజలు వ్యవసాయ రంగం మీదఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఆ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ఉద్దేశంతో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకు పోతున్నది, దానిపై ఆధారపడి జీవిస్తున్న ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. ఈ స్థితి నుండి బయట పడాలంటే వ్యవసాయరంగ పరిరక్షణ కోసం, గ్రామీణ ప్రజల జీవితాల మెరుగుదల కోసం జరుగుతున్న ఉద్యమాలు మరింత బలపడాలన్నారు. అటువంటి ఉద్యమాలు రూపకల్పనకు కల్లూరులో జరిగే డివిజన్ మహాసభలు దోహదపడతాయని అన్నారు. కష్టజీవుల హక్కులు ,చట్టాల రక్షణ కోసం, కనీస వేతనాలు, ఉపాధి ,విద్య, వైద్యం, ఇల్లు, ఇళ్ల స్థలాలు, సాగుభూమి సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డివిజన్ వ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తుందన్నారు.సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా పోడు భూములు ఇళ్ల స్థలాలు ఉపాధి హామీ సామాజిక సమస్యలపై పోరాడుతుందన్నారు. ఇలాంటి ఉద్యమాలు సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను ఈ మహాసభలో రూపొందిస్తామన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న శ్రమ జీవుల హక్కుల రక్షణ కోసం చేస్తున్న ఉద్యమాలను డివిజన్ మహాసభల జయప్రదానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తన్నీరు కృష్ణార్జునరావు , నాయకులు నాయుడు చందరరావు, రేస్ వెంకటేశ్వరరావు, రాజులపాటి కృష్ణారావు ,రాజులపాటి కృష్ణవేణి, బీరవెల్లి పెద్ద అంజి ,రావివెంకట సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయికి ఆహ్వాన పత్రిక అందించిన రేగళ్ల శ్రీనివాసరావు



**తల్లాడ, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి న్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు తల్లాడ మండలంలోని గంగదేవి పాడు గ్రామానికి చెందిన రేగళ్ల శ్రీనివాసరావు ఆహ్వాన పత్రికను అందించారు. ఖమ్మంలోని ఆర్క హాస్పిటల్ నిర్వాహకులు కుసుమరాజు రవికుమార్, మాలతి దంపతుల నూతన గృహప్రవేశము, శ్రీ లక్ష్మీ సాయి ప్రణీత, శ్రీకృతి ఓనీల అలంకరణ వేడుక 17వ తేదీన ఖమ్మంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆయన ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా తప్పకుండా హాజరవుతారని ఎమ్మెల్యే తెలపటంతో ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## స్కూల్ బ్యాగ్స్, పెన్నులు నోట్ పుస్తకాలు పంపిణీ

- గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 300 మంది పేద విద్యార్థులకు సహాయం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బుధవారం ఖమ్మం అర్బన్ మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారు,పాండురంగాపురం లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న సుమారు 300మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,పెన్నులు,నోట్ పుస్తకాలు,పలకలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాలు బి.చంద్రు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పేద పిల్లల కోసం ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు జాన్, మురళీ రెడ్డి, ఉపేందర్ మరియు స్కూల్ టీచర్స్ స్వర్ణ కుమారి, వరలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాలిస్తీనా జెండాలతో ర్యాలీలు చేపించిన పలు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఈనెల 8వ తేదీన ఖమ్మం జిల్లాలో జరిగిన పాలస్తీనా సంఘీభావ ర్యాలీ పేరుతో పాలస్తీనా జెండాలతో ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్లు గిరిజన స్కూల్ విద్యార్థులను కూడా పాలస్తీనా జెండాలతో ర్యాలీలు చేపించిన పలు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఇప్పటి నుండే బాల బాలికల మనసులో విష బీజాలు నింపే విధంగా చేసిన స్కూల్ యాజమాన్యాలపై నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి ఫిర్యాదు చేయడం జరిగింది,ఈ కార్యక్రమము లో జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు,మాజీ జిల్లా అధ్యక్షుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ గల్లా సత్యనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి,రాథోడ్ ,రూరల్ మండల అధ్యక్షులు జాటోత్ మధు నాయక్,గిరిజన మోర్చా నాయకుడు మోహన్ నాయక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# 108 సేవలు ప్రశంసనీయం

- పసికందు ప్రాణాలను కాపాడినందుకు... కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు.






**సత్తుపల్లి ఆగస్టు13(ప్రజా జ్యోతి).** సహాయం పొందిన మరుక్షణం మరిచిపోయే రోజుల్లో, వారు చేసిన సేవలను గుర్తించుకొని, ప్రాణాభిక్ష పెట్టిన 108 సిబ్బందికి 6 నెలల తర్వాత వచ్చి మా బాబుకు ప్రాణబిక్ష పెట్టినందుకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను,అని 108 సిబ్బందికి తెలపడంతో సిబ్బంది ఆనందభాష్పాలతో ఆనందం వెల్లివిరిసింది. మంచి చేస్తే ఎప్పటికైనా గుర్తుండిపోతుంది, మేలు పొందినవారు కచ్చితంగా గుర్తుంచుకుంటారు అనే విధానాన్ని ప్రత్యక్షంగా కళ్ళముందు చూసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన కుసిని నరసింహారావు,రమ్యశ్రీ దంపతుల ద్వితీయ కుమారుడు వియన్ష ఫిబ్రవరి 5వ తారీఖున అపస్మారక స్థితిలో ఉండి 108 సిబ్బందికి ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన సిబ్బంది ఈఎంటి గొల్లమందల కృష్ణ కొద్ది నిమిషాల లోనే వారి స్వగృహానికి వెళ్లి బాబు పరిస్థితి గమనించగా,హార్ట్ బీట్ ఏమీ లేదు. 108 లో ఎక్కించుకొని ఖమ్మం హాస్పటల్ పోయేంతవరకు సిపిఆర్ చేస్తూ,83 కిలోమీటర్లు సేవలందిస్తూనే ఖమ్మం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. సిపిఆర్ చేయటం వలన బాబుకి హార్ట్ బీట్ అందుకోవటం హాస్పిటల్స్ సిబ్బంది వెంటనే ట్రీట్మెంట్ చేయటంతో బాబు ప్రాణాలు క్షేమంగా నిలిచాయి.బాబు పూర్తిగా కోరుకున్న తర్వాత ఆరు నెలలకు రుద్రాక్షపల్లి నుండి సత్తుపల్లి వచ్చి 108 సిబ్బందికి పాదాభివందనం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మీ వల్లే మా బాబు ప్రాణం దక్కిందని మీ రుణం తీర్చుకోలేదని కుటుంబ సభ్యులు వాపోయారు. ఈ సందర్భంగా గొల్లమందల కృష్ణ మాట్లాడుతూ 108 లో అత్యాధునిక పరికరాలు ఉపయోగించి సి పి ఆర్ కార్డియో పల్మనరీ ఎన్ ఆర్ బి ఎం ద్వారా ఆక్సిజన్ అందించడం వలన బాబు ప్రాణాలు కాపాడినాము అని అన్నారు. అంతకుముందు పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లినా, ఉపయోగం లేదు అని వెనక్కి పంపించారు. అయినా 108 సిబ్బంది సేవలో బాబు ప్రాణం నిలిచింది. బాబుకు సహాయం చేసిన వారిలో ఏకో పైలట్ ఏకాంత్ ఉన్నారు.

## జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులకు యూరియా సరఫరా అవసరమైన మేరకు లేదు

- గంటలకొద్దీ ఎదురు చూపులు, కిలోమీటర్ల క్యూలైన్లలో నిలబడి
- రైతులు తీవ్ర ఇబ్బందులు
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**వైరా ఆగస్టు 13 ప్రజాజ్యోతి :**యూరియా కోసం రైతులు గంటల సమయం పడిగాపులు కాస్తున్నారు అని, కిలోమీటర్ల క్యూలైన్లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా లేదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.బుధవారం వైరా లో రైతులు యూరియా కోసం తెల్లవారుజామున నుంచి గంటలు సమయం ఎదురుచూశారు, ఉదయం 10 గంటలు కూడా యూరియా లారి లోడ్ రాకపోవడం తో రైతులు నిరసన వ్యక్తం చేశారు, సోసైటి సిబ్బంది అక్కడికి చెరుకుని రెండు వందల యూరియా కట్టలు మాత్రమే వస్తున్నాయి అని చెప్పడం తో రైతులు నాలుగు వందల మంది ఉదయం నుంచి నాలుగు గంటలు ఉంటే రెండు వందల యూరియా కట్టలు ఎవరికి సరఫరా చేస్తారని రోడ్డు మీద ఆందోళన కు ముందుకు సాగారు మండల వ్యవసాయ అధికారి మాయాన్ మంజు ఖాన్, సోసైటి ఛైర్మన్ బొర్రా రాజశేఖర్ గురువారం ఉదయం రైతులకు మరో లారీ లోడ్ యూరియా అందిస్తామని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి, సాగర్ ఆయకట్టు పరిధిలో గ్రామాల్లో పత్తి ప్రధాన పంటలు గా ఉండటం రెండు పంటలకు ప్రస్తుతం యూరి యా వినియోగం అవసరం ఎక్కువగా ఉంటుంది అని వరి, పత్తి సాగు దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా పెంచాలని ఖమ్మం జిల్లా రైతులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు, రైతులు హరి వెంకటేశ్వరరావు, కామినేని రవి, రాచ్చబంట్టి నాగరాజు, మాడపాటి మల్లిఖార్జున్,వడ్లమూడి మధు, దురిశెట్టి కృష్ణ, అప్పారావు , కొండల రావు, బెజవాడ నాగేశ్వరరావు,కొల్లి శ్రీనివాసరావు రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## విజబుల్ పోలిసింగ్ తో నేరాల నియంత్రణ క్షేత్రస్థాయిలో రాత్రి గస్తీపై దృష్టి

- రైల్వే స్టేషన్, బస్టాండ్ లో విస్తృత తనిఖీలతో చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి
- నేర నియత్రణలో భాగంగా హోటల్స్, లాడ్జీలలో సోదాలు, అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరణ
- గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలు
- సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు స్థానిక ప్రజలు స్వచ్ఛద్ధంగా ముందుకు రావాలని విజ్ఞప్తి
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక నేరాల నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీస్ యంత్రాంగం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు,దొంగతనాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గత వారం రోజులుగా పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీస్ గస్తీ పెంచి, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సుమారు 50 హోటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి,అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు. గంజాయి సరఫరా,వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కట్టడిలో పురోగతి సాధించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా,పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు స్థానిక ప్రజలు స్వచ్ఛద్ధంగా ముందుకు రావాలని,వ్యాపారస్తులు ఖచ్చితంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.





# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి :అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- ఆగస్టు 27 నుంచి గణేష్ ఉత్సవాలు
- విగ్రహాల ఏర్పాటు సమాచారం తప్పని సరిగా అందించాలి
- గణేష్ ఉత్సవాలు, వినాయక నిమజ్జనం తదితర అంశాలపై ఉత్సవ కమిటీ సభ్యులు,అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
స్థానిక ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపైకల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,డి.ఆర్.ఓ.పద్మశ్రీలతో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు గణేష్ ఉత్సవాలు ఈ సంవత్సరం జరుగనున్నాయని, ఆ రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.గణేష్ మండపాల వారు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా అందరూ గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గణేష్ మండపాలకు ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేస్తుందని,జియో కో–ఆర్డినేట్స్ తో సహా మండపాల వివరాలు అందించాలని అన్నారు.గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని,నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని,గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో పెట్టుకోవాలని, త్రాగు నీటి సరఫరా,లైటింగ్,బ్యారికేడ్ల ఏర్పా టు,మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లాలో గణేష్ నిమజ్జ నం జరిగే ప్రదేశాలలో అవసరమైన మేర క్రేన్లు, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని అన్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అగ్ని మాపక వాహనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ లు మూసివేయాలని అన్నారు.జిల్లాలోని డి.ఎల్.పి.ఓ లు,ఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శులకు వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన ప్రత్యేక పారిశుద్ధ్య చర్యల గురించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు.కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేలా చూడాలని అదనపు కలెక్టర్ అన్నారు.గత ఏడాది మట్టి విగ్రహాలను ప్రోత్సహించిన విధానం ఈ సంవత్సరం కూడా కొనసాగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ కమీష నర్లు, వివిధ శాఖల అధికారులు, గణేష్ఉత్సవ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



**సత్తుపల్లి ఆగష్టు13(ప్రజా జ్యోతి):**తెలంగాణరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఖమ్మం జిల్లా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ బుధవారం గండుగలపల్లి లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల బాధ్యతలు తీసుకున్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ను తుమ్మల అభినందించి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని,ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట సత్తుపల్లి తహసిల్దార్ సత్యనారాయణ లు ఉన్నారు.

## ఘనంగా రేణుక చౌదరి పుట్టినరోజు వేడుకలు





**కారేపల్లి, ఆగస్టు 13, ప్రజా జ్యోతి:** రాజ్యసభ సభ్యులు గారపాటి రేణుక చౌదరి పుట్టినరోజు వేడుకలు బుధవారం మాజీ సర్పంచ్ దారావత్ బద్రునాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఉసిరికాయ పల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో కేకు కట్ చేసి స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పుట్టినరోజు పురస్కరించుకొని, మోకాళ్ళ గుంపు ప్రాథమిక పాఠశాల, పోలంపల్లి, UPS పోలంపల్లి, గేట్ తండ పాఠశాల విద్యార్థులకు టైం,బెల్ట్, బ్యాడ్జ్ పెన్నులు, పెన్సిల్లు ,రేసర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్, పోలంపల్లి ప్రధానోపాధ్యాయులు అజ్మీరా దశ్రు నాయక్, పోలంపల్లి గేట్ తండ ప్రధానోపాధ్యాయులు దారావత్ రాములు నాయక్, ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ అల్లం వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, ప్రభాకర్, మాజి విద్యా కమిటీ చైర్మన్ లు లకవత్ మంగీలాల్ బానోతు భీముడు ,రాందాస్, జరపల కిషన్, పండు వినాయక్, మోహన్ సింగ్, విష్ణు, ఈశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకునేందుకే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

- సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి




**తల్లాడ, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి న్యూస్):** హాస్పటల్లో ఆర్థికంగా వెనకబడిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో చెక్కులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. వేమిరెడ్డి సత్యం రెడ్డి, దుండేటి వెంకటకృష్ణారెడ్డి, బిరెడ్డి ముత్తారెడ్డి, కోడూరి రాజేశ్వరరావు, తేలపుట అచ్చాలు, ఇస్నపల్లి వెంకటేశ్వర్లు, ఇలాసాగరం బాబు, పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి



**తల్లాడ, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచించారు. బుధ వారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఈసారి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని నినాదాలు చేయడం తో ఆ దిశగా కార్యకర్తలు పనిచేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మల్లికార్జున్ దంపతులతో ఆమె కొద్దిసేపు మాట్లాడారు. గ్రామంలో నెలకొని ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని తుమ్మలపల్లి రమేష్, ఆపతి రామయ్య వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘు పతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, అడపా అనిల్ చౌదరి, గణేశుల రవి, తూము వీరభద్రరావు, దుగ్గినేని గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



**తల్లాడ, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి న్యూస్):** పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఏన్కూరు, తల్లాడ మండలాల తహసిల్దార్ కార్యాలయాలు, ఏన్కూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో డైనింగ్ హాలు, కిచెన్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తహసీల్దార్లు సిహెచ్. శేషగిరిరావు, వి. సురేష్ కుమార్, ఆర్ ఐ భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ డీజీపీ పూర్ణచంద్రరావును సన్మానించిన కోడూరు వీరకృష్ణ



**తల్లాడ, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి ):** రిటైర్డ్ డిజిపి పూర్ణచంద్రరావును తల్లాడ మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన కోడూరు వీర కృష్ణ సన్మానించారు. బుధవారం ఖమ్మంలో కుమ్మర శాలివాహన ప్రజాపతి ఆత్మీ య సమ్మేళనానికి పూర్ణచంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీరకృష్ణ ఆయనను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## వెంకన్నకు నివాళులర్పించిన అడపా అనిల్ చౌదరి



**తల్లాడ, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన పమ్మి వెంకన్న బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు, యువ నేత అడపా అనిల్ చౌదరి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు వెంకటయ్య, వీరబాబు, వంశీ తదితరులు ఉన్నారు.

## బండారు కుటుంబానికి అండగా దాసరి మధుబాబు



**సత్తుపల్లి ఆగస్టు13(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల జలగం నగర్..2 బండారు వెంకన్న వారి సతీమణి వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. అతి నిరుపేదలకు కావడంతో విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వారి యువజన సభ్యులతో 50కేజీల బియ్యాన్ని బుధవారం రాత్రి అందజేశారు. నిరుపేదల అయినటువంటి వారు ఇలా సహాయం అందజేయటం పట్ల గ్రామస్తులు అందరూ మధుబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. గంగారం పరిసర ప్రాంతాల్లో ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉన్నా, అందరికీ అండగా నేను ఉన్నాను అనే ధైర్యంతో నిరుపేదలు ఏ విషయాన్ని అయినా యూత్ సభ్యుల ద్వారా మధు బాబుకు తెలియజేస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి కచ్చితంగా సహాయం చేయటం పట్ల, సమస్య ఏది ఉన్న కాంగ్రెస్ యూత్ సభ్యులు సమస్యను పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూ, గంగారం అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ముందుకు నడిపించడం పట్ల, ప్రజలు దాసరి కుటుంబం పట్ల అభిమానాన్ని పెంచుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, బండారు మారేష్, షేక్ సుభాని తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు వహించాలి

- ఎస్.హెచ్.ఓ సీఐ వడ్డేపల్లి మురళి



**ముదిగొండ ఆగస్టు13( ప్రజాజ్యోతి)** :ఆగస్టు 13 14 15 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ముది గొండ ప్రజలు తగు జాగ్రత్తలు వహించాలని ఎస్ హెచ్ ఓ సిఐ మురళి సూచన చేశారు. నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నాలు సెల్ఫీ రీల్స్ కోసం సాహసాలు చేయొద్దని వర్షం పడుతున్న సమయంలో కరెంటు పోల్స్ ట్రాన్స్ఫార్మర్లకు దూ రంగా తడి చేతులతో స్విచ్ బోర్డులు విద్యుత్ పరికరాలు ముట్టుకోవద్దని ము ఖ్యంగా చిన్నారులను తాకనీవద్దని ఆలస్యం అవుతుందని తొందర్లో ప్రవహి స్తున్న వాగులు దాటకూడదని ప్రవహిస్తున్న వాగులు కాల్వలు దగ్గర సెల్ఫీలు రీల్స్ ప్రయత్నించొద్దని అత్యవసరమైన పనులు ఉంటేనే ఈ మూడు రోజులు బయటికి వెళ్లాలని ముదిగొండ ప్రజలకు సీఐ వడ్డేపల్లి మురళి సూచన చేశారు.

## గోకినేపల్లి జాతీయ రహదారిపై కారు పల్టీ కొట్టి ఇద్దరు మృతి...!



**ముదిగొండ ఆగస్టు13( ప్రజాజ్యోతి):**మండల పరిధిలోని జాతీయ రహదారి గోకినేపల్లి గ్రామ సమీపంలోని ఫ్లైఓవర్ వద్ద కారు పల్టీ కొట్టి ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం..! మృతులు ఖమ్మంలోని శారదనగర్ కు చెందినవారని సమాచారం..! స్థానికుల సమాచారం మేరకు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కూసుమంచి ఎంఈవోగా వెంకటరామాచారి

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్



**పాలేరు ఆర్సీ ఆగస్టు13 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం విద్యాశాఖాధికారిగా బి.వెంకట రామాచారిని నియమిస్తూ తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మదన్ మోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ జీహెచ్ఎం గా ఉన్న రామాచారి ప్రస్తుతం నేలపట్ల హైస్కూల్ కు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కూసుమంచి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన వీరస్వామి ఇప్పటివరకు కూసుమంచి ఎంఈవో గా పనిచేశారు. అయితే రామచారి గతంలో 2017 నుంచి 2024ఆగస్టు వరకు చేగొమ్మ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గా పని చేస్తూ, కూసుమంచి ఎంఈవో గా పనిచేసిన రామాచారి సెలవుపై అమెరికా వెళ్ళారు. తిరిగి మూడు నెలల తరువాత ఖమ్మం వచ్చినప్పటికి రామాచారికి ఎంఈవో బాధ్యతలు ఇవ్వలేదు. నేలపట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బదిలీ చేశారు. అప్పటికే వీరస్వామి పని చేస్తుండటంతో అవకాశం ఇవ్వలేదు. అయితే రామాచారి కి తిరిగి మరోసారి కూసుమంచి ఎంఈవో గా బాధ్యతలను అప్పగిస్తూ తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో రామాచారి విద్యాశాఖ డైరెక్టర్ కు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. మరోసారి కూసుమంచి ఎంఈవో పని చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని, మంచి ఉన్నతమైన ఫలితాలు వచ్చేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. రామాచారికి మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఇరిగేషన్ డిప్యూటీ ఈ.ఈ గా టి.సతీష్



**సత్తుపల్లి ఆగస్టు13(ప్రజా జ్యోతి):** జల వనరుల శాఖ ఇరిగేషన్ డిప్యూటీ ఈ.ఈగా టి.సతీష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ సిబ్బంది ఆయనను సాదరంగా ఆహ్వానించి, అభినందనలు తెలిపారు. ఖమ్మం ఏ.ఈ గా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్ పై ఈ.ఈగా సత్తుపల్లి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులకు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా,వారికి అండగా ఉంటానని, రైతు అభివృద్ధి చెందెందుకు కృషి చేస్తానని, ఇరిగేషన్ సంబంధించిన అన్నిటిలో సక్సెస్ చేసే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు. ఆహ్వానించిన వారిలో డి ఈ మరియన్న, ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.

## జీళ్ళచెరువులో ఇండ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగింపు



**పాలేరు ఆర్సీ ఆగస్టు13 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో పలు వీదుల్లో నిల్వ ఉన్న మురుగు నీటిని బుధవారం తొలగించే చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో అన్ని వీధుల్లో, ఇండ్లలో ఉన్న వరద, మురుగు నీటిని సిబ్బందితో తొలగించారు. మందుల బజార్, గౌడ బజార్, చిన్న స్కూల్ ఏరియా, ప్రధాన రహదారి పక్కనే, ఎస్సీ కాలనీలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ఈ పంచాయతీ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ వీధుల్లో వరద నీటిని మేము తొలగిస్తామని, ఇండ్లలో నిల్వ ఉన్న మురుగు నీటిని ఎవరికి వారు తొలగించుకోవాలని, నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు వస్తాయని అన్నారు. అందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, సిబ్బంది రమేష్, గోపి, వెంకన్న, సంధ్య, నాగయ్య పాల్గొన్నారు.

## ఆగని వానా

- కూసుమంచి మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం
- పాలేరు జలాశయం కు పెరుగుతున్న వరద ఉధృతి
- రెండవ రోజు ఉధృతంగా ప్రవహిస్తున్న పాలేరు జలాశయం అలుగు
- రిజర్వాయర్ కు భారీగా వరద.
- 11వేల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో
- 24అడుగులకు చేరిన నీటిమట్టం

**పాలేరు ఆర్సీ ఆగస్టు13 ప్రజా జ్యోతి:**రెండవ రోజు కూడా పాలేరు జలాశయం పరవళ్ళు తొక్కుతోంది. సోమవారం అర్ధరాత్రి కురిసిన వానా బీభత్సవానికి ఎగువ నుంచి పాలేరు జలాశయంకు భారీగా వరద నీరు వచ్చి చేరగా, రెండవ రోజు స్వల్పంగా పెరిగి వరద అదే స్థాయిలో అలుగు పొంగిపొర్లుతుంది. పూర్తి స్థాయి నీటిమట్టం 23 అడుగులు కాను ప్రస్తుతం 24అడుగులకు చేరుకుంది. మంగళవారం ఉర్లుగొండ ఏటి నుంచి, జలాశయం ఎగువ నుంచి 8వేల క్యూసెక్కుల నీరు పాలేరు జలాశయంకు వచ్చి చేరగా, బుధవారం 11 వేల క్యూసెక్కుల నీరు జలాశయంకు వచ్చి చేరుతున్నాయి. దీంతో అలుగులోని 24గేట్లు ఓపెన్ అయ్యి 8వేల క్యూసెక్కులను నీరు, అలుగు పై నుంచి 2వేలు, విద్యుత్ ఉత్తత్తి కేంద్రం, కాలువ నుంచి 1000 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్నాయి.

**పర్యాటకంగా మారిన జలాశయం అలుగు:**పాలేరు జలాశయం అలుగు పై వరద నీరు పొంగిపొర్లుతున్నాయి. 24గేట్లు ఓపెన్ కాగా, అలుగు నుంచి భారీగా వరద దిగువకు వెళ్తతుండటంతో స్థానిక వందలాది మంది ప్రజలు అలుగు ప్రాంతానికి చేరుకుని తిలకిస్తూ ఉన్నారు. దీంతో ఆ ప్రాంతం పర్యాటక ప్రదేశంగా మారింది.

**కూసుమంచి మండలంలో అర్ధరాత్రి వరకు ఆగని వర్షం:**పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో బుధవారం అర్ధరాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. తెల్లవారుజామున ప్రారంభమైన వర్షం అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురుస్తూనే ఉంది. ఎలాంటి నల్లటి మబ్బులు లేకుండా చాలా ప్రశాంతంగా నిలబడి వర్షం కురుస్తోంది. కూసుమంచి మండలంలో సోమవారం రాత్రి రికార్డు స్థాయిలో వర్షం కురవగా, భారీ వరదలతో చెరువులు పొంగిపొర్లిన సంగతి తెలిసిందే.

**రహదారులపై కొనసాగుతున్న వరద ఉధృతి.. రెండవ రోజు నిలిచిన రాకపోకలు:**కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం రెండవ రోజు కూడా చెరువుల అలుగుల పై నుంచి వరద పొంగిపొర్లుతుంది. దీంతో రహదారులపై వరద కొనసాగుతుండటంతో రెండవ రోజు రాకపోకలు నిలిచిపోయాయి. జీళ్ళచెరువులో ఊరచెరువు, కొండలమ్మ చెరువులు అలుగులు పారుతున్నాయి. దీంతో జీళ్ళచెరువు– చేగొమ్మ, జీళ్ళచెరువు– కొండాపురం రోడ్డుపై, నర్సింహులగూడెం – కొత్తూరు రోడ్డులో వాగు, నర్సింహులగూడెం– కిష్టాపురం రోడ్డులో వాగులు పొంగుతున్నాయి. దీంతో ఆయా గ్రామాలకు రెండవ రోజు రాకపోకలు నిలిచిపోయాయి.

## విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక భారీ వర్షాల నేపథ్యంలో నేడు గురువారం జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ,ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్య విద్యాసంస్థలకు జిల్లాలో నెలకొన్న తుఫాను, భారీ వర్ష పరిస్థితుల దృష్ట్యా నేడు సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఇండ్లలోనే ఉండాలని,ఇండ్ల నుండి అత్యవసరమైతే తప్ప బయటకు రావ ద్దని కలెక్టర్ తెలిపారు.వాగులు, వాంకలు దాటడానికి ప్రయత్నించడం చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, నీటి వనరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కలెక్టర్ కోరారు.